సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
గురువారం
26-06-2025
పేజీలు: 02

# నేటి నుంచి బోనాలు

గ్రేటర్ హైదరాబాద్ లో తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, అత్యంత వైభవంగా, ఇంటిల్లిపాది నిర్వహించుకునే ఆషాడమాస బోనాలు నేటి (జూన్ 26) నుంచి ప్రారం భం కానున్నా యి. జులై 24తో ముగియనున్నా యి. గ్రేటర్ వ్యాప్తంగా అత్యంత ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిహెచ్ఎంసికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్టు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో ఇంటిల్లిపాది ఆనందోత్సాహాల మధ్య బోనాలను ఘనంగా నిర్వహించేందుకు ఇటు జీహెచ్ఎంసి, అటు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏర్పాట్లు చేస్తున్నాయి. జీహెచ్ఎంసి సుమారు రూ. 20 కోట్లతో నగరంలోని అమ్మవారి ఆలయాలను విద్యుత్ కాంతులతో, పచ్చని తోరణాలు, పూల మాలలతో, రంగురంగుల అలంకరణలతో వైభవంగా అధికారులు తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో గోల్కొండలోని అమ్మవారికి తొలిబోనం సమర్పించడంతో ఆషాడమాస



బోనాల జాతర ప్రారంభమవుతంది. గోల్కొండలో మొదలై.. లాల్ దర్వాజ బోనాలతో నగరంలో బోనాల జాతరలు ముగుస్తాయి. నేడు గోల్కొడ అమ్మవారికి తొలిబోనం సమర్పించనున్నారు. అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. నేటి నుంచి 29 తేదీ వరకు నాలుగు రోజులపాటు అమ్మవారి బోనాల జాతర అత్యంత కనుల పండువగా కొసాగుతుంది. వచ్చేనెల జులై 3వ తేది నుంచి 6వ తేది వరకు మరో నాలుగు రోజుల పాటు గోల్కొండలో అమ్మవారికి రెండో పూజతో స్థానికంగా బోనాలు పండుగ జరుపనున్నారు. వచ్చేనెల జులై 13న లష్కర్ (సికింద్రాబాద్) ఉజ్జయినీ మహాకాళీ బోనాల జాతర నిర్వహిస్తారు. జులై 24వ తేదిన గ్రేటర్‌లో బోనాలు ముగియనున్నాయి. హైదరాబాద్ లాల్ దర్వాజ బోనాల ఉత్సవాలు వచ్చే నెల 20వ తేదిన ప్రారంభమై 24వ తేదిన ముగియనున్నాయి. లాల్ దర్వాజ బోనాలతో బోనాల ఉత్సవాలు పూర్తిగా ముగిసినట్టుగా నగర ప్రజలు పాటిస్తూ వస్తున్నారు. సికింద్రాబాద్(లష్కర్) ఉజ్జయినీ బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులను ఈపాటికే ఆలయ ప్రతినిధులు, అధికారులు ఆహ్వానించారు. సిఎంతో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు గత సోమవారం నాడు ఆహ్వాన పత్రికలను అందజేశారు. సికింద్రాబాద్ బోనాలు జులై 13, 2025న జరుగనున్నాయి. ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి ఆలయంలో అత్యంత ఘనంగా నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నారు.

## జంట నగరాల బోనాల నిర్వహణకు 20 కోట్ల నిధులు జారీ

తెలంగాణ లో అత్యంత అంగ రంగ వైభవంగా హైదరాబాద్ జిల్లా జిహెచ్ఎంసి పరిధిలో గల దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 20 కోట్ల రూపాయలను 2783 దేవాలయాలకు వివిధ కార్యక్రమాలు నిర్వహణకై చెక్కుల రూపంలో నిధులు జారీ చేయడం జరిగింది. బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లు అందించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆషాడ మాసంలో ముందుగా నగరంలో గోల్గొండ బోనాలు జూన్ 20న, జూలై 1,2 తేదీలలో బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, జూలై 13,14 తేదీలలో శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం నందు, జూలై 20 న లాల్ దర్వాజా బోనాలు అలాగే జూలై 23 న చార్మినార్ భాగ్యలక్ష్మి బోనాలు అలాగే మిగిలిన దేవాలయాల కూడా బోనాల ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. తెలంగాణ సంప్రదాయానికి, నిర్దిష్ట విధి విధానాల చట్రానికి అతీతంగా ఉండే మాతృదేవతారాధన, గ్రామీణ దేవతారాధన లోంచి పుట్టిన బోనాలు క్రమక్రమంగా సాంప్రదాయంగా ఏర్పడటం ఒక విశేషం అని ఈ పరిణామ క్రమంలో హైదరాబాద్ జంట నగరాల్లో శతాబ్ద కాలం నుంచి జరుగుతున్న ఈ బోనాల పండుగ మరెన్నో సామాజిక,నిర్మాణాత్మక పరిణామాలను కూడా చెప్పకనే చెబుతుంది. మొదట్లో పల్లెలకు, గ్రామాలకు సంబంధించిన ఉత్సవ విశేషంగా బోనాల పండుగ ఉండేదని ఇప్పుడు హైదరాబాద్ నగరం కి విస్తరించి మహానగరంగా ఎదిగిన తర్వాత కూడా అనాదికాలపు గ్రామీణ జీవన సంస్కృతికి ఇంత ఆదరణ, ఆచరణ ఉండటం భారతీయ జీవన విధానంలోని వైవిధ్యతకు, తెలంగాణ ప్రజల్లో ఉండే మట్టి మానవ సంబంధాల పరస్పర ప్రభావానికి అచ్చమైన ఉదాహరణలుగా బోనాలు చెప్పకోవచ్చు.స్త్రీలను శక్తి రూపాలుగా ఆరాధించే విధానం 12 వ దశాబ్ద కాలం నాటికే తెలంగాణ ప్రాంతంలో బోనాలు



సాహితీ ప్రస్తావన వ్యాప్తిలో ఉంది . బోనాల సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలో గల జంట నగరాల దేవాలయాల్లో ఊరేగింపు దశ గతంలో స్వాగతం, శోభయాత్ర, తొట్టెల ఊరేగింపు, పోతురాజుల వీరంగాలు , ఎదుర్కోలు అలాగే బోనాల సమర్పణలో అమ్మవారి గుడి దగ్గరికి బోనాలు సమర్పించడం, ముక్కులు తీర్చుకోవడం బోనాలు పంచటం, జరుగుతుందని అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ, కళ్యాణ మహోత్సవం, బోనాలు ఎత్తే కార్యక్రమం, రంగం నిర్వహణ, అంబారి ఊరేగింపు కార్యక్రమం, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా కళా ప్రదర్శనలు తదితర కార్యక్రమాలకు నిధులు జారీ చేయడం జరిగింది.



అంబర్‌పేటలో హెచ్‌డీ కెమెరాలతో దంపతుల లైవ్

## న్యూడ్ వీడియోల వ్యాపారం

అంబర్‌పేటలో హెచ్‌డీ కెమెరాలతో దంపతుల లైవ్ న్యూడ్ వీడియోల వ్యాపారం. రూ.2000కు లైవ్ లింక్.. రూ.500కు రికార్డెడ్ వీడియోలు.. టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కిన దంపతులు. బాగ్ అంబర్‌పేట - మల్లికార్జుననగర్లో తన భార్యతో లైవ్ న్యూడ్ వీడియోల దందా నడిపిస్తున్న క్యాబ్ డ్రైవర్ . క్యాబ్ డ్రైవింగ్ కంటే ఈ దందాతోనే ఎక్కువ డబ్బులు రావడంతో ఇంటిపై హెచ్‌డీ కెమెరాలతో ఫుల్ సెటప్. రోజుకో కొత్త వీడియోలు అప్లోడ్ చేస్తూ.. ఆన్‌లైన్‌లో శృంగార చాటింగ్ చేస్తూ యువకులను ఆకట్టుకుంటున్న దంపతులు. రోజురోజుకు ప్రేక్షకులు పెరగడంతో పోలీసులకు చేరిన లైవ్ న్యూడ్ వీడియోల దందా. ఇంటిపై దాడి చేసి హెచ్‌డీ కెమెరాలను, పరికరాలను సీజ్ చేసి, దంపతులను అరెస్ట్ చేసిన ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు.




## 50 రోజుల్లో వార్ 2

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ చిత్రం ‘వార్ 2’. ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ ‘వార్’కు ఇది సీక్వెల్‌గా రాబోతుంది. ఈ సినిమాలో హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనుండగా, ఎన్టీఆర్ ఈ ఫ్రాంచైజీలో ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నారు. ఆగష్టు 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ షురూ చేసింది చిత్రయూనిట్. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 50 రోజులు ఉందని తెలుపుతూ.. కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తాజాగా ఈ పోస్టర్‌ను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు నటుడు ఎన్టీఆర్.

## నీరజ్ ఖాతాలో మరో టైటిల్

ఇటీవలే ముగిసిన పారిస్ డైమండ్ లీగ్‌లో టైటిల్ గెలిచిన జోష్‌లో ఉన్న భారత గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా మరో టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. చెక్ రిపబ్లిక్‌లోని ఒస్ట్రావా వేదికగా మంగళవారం రాత్రి జరిగిన గోల్డెన్ స్పైక్ ఈవెంట్‌లోనూ నీరజ్ మొదటి స్థానంలో నిలిచి స్వర్ణం కైవసం చేసుకున్నాడు. ఈ ఈవెంట్‌లో తొలిసారి బరిలోకి దిగిన నీరజ్.. తొలి రెండు ప్రయత్నాల్లో విఫలమైనా మూడో త్రో లో బరిసెను 85.29 మీటర్లు విసిరాడు. తొమ్మిది మంది పాల్గొన్న ఈ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా అథ్లెట్ డౌ స్మిత్ (84.12) రెండో స్థానంలో నిలవగా గ్రెనెడా ఆటగాడు ఆండర్సన్ పీటర్స్ (83.63) మూడో స్థానంతో సరిపెట్టుకున్నాడు. కాగా టైటిల్ గెలిచినా తన ప్రదర్శన పట్ల తీవ్ర అసంతృప్తికి గురైనట్టు ఫైనల్స్ అనంతరం చోప్రా అన్నాడు. ‘ట్రోఫీ గెలిచినందుకు ఆనందంగానే ఉన్నా నేటి ప్రదర్శనపై నేను అంత సంతోషంగా లేను. నేను ఇంకా మెరుగైన ప్రదర్శన చేయాల్సింది’ అని తెలిపాడు.






## రేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి బిరుదు ఇవ్వాలి

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

18 నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో రూ.2 లక్షల కోట్లు అప్పు చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. అయినా పెన్షన్లు, మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వలేక పోతున్నారని మండిపడ్డారు. అప్పు కావాలని ఆర్ఏసీ సంస్థకు రేవంత్ రెడ్డి లేఖ రాశారని చెప్పారు. ఆ లేఖలో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి చాలా గొప్పగా పేర్కొన్నారని వెల్లడించారు. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి తెచ్చిన అప్పలకు వడ్డీలు చెల్లించలేక పోతున్నాడని విమర్శించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మేఘా కృష్ణారెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించారని చెప్పారు. రాష్ట్ర ఆదాయం ఎక్కడకి పోతుందో ప్రజలకు ముఖ్యమంత్రి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి బిరుదు ఇవ్వాలన్నారు. వాస్తవాలు లేకుండా తాను ఏది మాట్లాడనని చెప్పారు. రూ.2 లక్షల కోట్ల అప్పు దేనికి ఖర్చు చేశారో శ్వేత పత్రం విడుదల చెయ్యాలన్నారు. భద్రాచలంలో రాముడు మునిగిపోతుంటే తెలంగాణలో ఉన్న బీజేపీ ఎంపీలకు చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. ప్రజా భవన్‌లో ఏపీ సీఎం చంద్రబాబుకు హైదరాబాద్ బిర్యానీ తినిపించి బనకచర్ల ప్రాజెక్ట్ కట్టుకోండి అని రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడన్నారు. కలలో కూడ తెలంగాణకు కేసీఆర్ అన్యాయం చేయరని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు ఇద్దరు ప్రజా భవన్‌లో కలిసినప్పడే గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు రేవంత్ రెడ్డి కట్టబెట్టాడని ఆరోపించారు.

## శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ

టాలీవుడ్ యువ హీరో అక్కినేని వారసుడు అఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘లెనిన్’. ఈ సినిమాకు మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తుండగా, అఖిల్ సొంత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్‌తో పాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టైటిల్ గ్లింప్స్ గ్రామీణ నేపథ్యంలో ఆకట్టుకుంది. అయితే, ఈ సినిమా నుంచి శ్రీలీల తప్పుకున్నట్లు వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. హిందీ, తమిళ సినిమాల కోసం డేట్స్ కేటాయించడం కష్టంగా మారడంతో ఈ ప్రాజెక్ట్ నుంచి శ్రీలీల తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి కొత్త కథానాయిక పేరు వినిపిస్తుంది. మిస్టర్ బచ్చన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన భామ భాగ్యశ్రీ భోర్సే లెనిన్ సినిమాలో కథానాయికగా నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING 4PM EDITION

# నా భర్త ఇంటికి వస్తున్నాడు... కాపుకాసి చంపేయ్..

## ప్రియుడికి చెప్పిన ప్రియురాలు

ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో ప్రియుడితో భర్తను చంపించింది. ఈ సంఘటన అనంతపురం జిల్లా కంబదూరు మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _ పాళ్లూరు వెంకటాంపల్లిలో సురేశ్ బాబు(43), అనిత అనే దంపతులు నివసిస్తున్నారు. సురేశ్ బాబు కళ్యాణదుర్గంలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. భార్య ఓ హోటల్‌లో కూలీగా పని చేస్తోంది. గొరిదిండ్లకు చెందిన బాబావలీతో అనితకు పరిచయం ఏర్పడడంతో వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం భర్తకు తెలియడంతో పలుమార్లు భార్యను మందలించాడు. దీంతో భర్త ఉండగా ప్రియుడిని అక్రమ సంబంధం కొనసాగించడం కష్టమని భావించింది. భర్తను హత్య చేయాలని ప్రియుడితో పది రోజుల నుంచి ప్లాన్ వేసింది. 11వ రోజుల భర్త ఫుల్‌గా మద్యం తాగి అక్కంపల్లి నుంచి వెళ్తుండగా ప్రియుడికి ఫోన్ చేసి హత్య చేయాలని తెలిపింది. గ్రామ శివారులో సురేష్ రాకకోసం బాబావలీ ఎదురుచూస్తున్నాడు. బాబావలీ దగ్గరకు రాగానే బీరు సీసాతో తలపై మోదాడు. అనంతరం స్క్రూ డ్రైవర్ తీసుకొని బాబావలీపై కడుపు, చాతీలో పొడిచి అనంతరం రాయి అతడి తలపై వేశాడు. చనిపోయాడని నిర్ధారించుకున్న తరువాత అక్కడి నుంచి వెళ్లిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఏమీ తెలియదని నిందితుడు అక్కడికి చేరుకొని పోలీసులకు మృతి వివరాలు చెప్పాడు. పోలీసులు జాగిలాలు అక్కడికి చేరుకొని బాబావలీ ఇంటికి దగ్గర ఆగిపోయాయి. నిందితుడు ఆటోలో




పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. భార్య, ప్రియుడ్ని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.



## నదిలో పడిన బస్సు.. ఒకరు మృతి.. ప్రయాణికులు గల్లంతు

ఉత్తరాఖండ్ రుద్ర ప్రయాగ్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం ఉదయం ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తూ అలకనంద నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఒకరు మరణించగా.. మరో 11 మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే జిల్లా అధికారులు, పోలీసులతోపాటు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో ఏడుగురు ప్రయాణికులకు రక్షించారు.ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 18 మంది ప్రయాణికులున్నారని అధికారులు తెలిపారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామన్నారు. అందుకోసం గజ ఈతగాళ్లను రంగంలోకి దింపామని పేర్కొన్నారు. అయితే ప్రమాద సమయంలో బస్సు వేగంగా వెళ్తోందని, డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తమ ప్రాథమిక విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. మరోవైపు నదిలో నీటి ప్రవాహం వేగంగా ఉండడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది

# ఆలయాల సందర్శనకు ఆర్టీసీ టూర్ ప్యాకేజీ

ఒక రోజులోనే ఆలయాలు సందర్శించి తిరిగి నగరానికి చేరుకునేలా ఆర్టీసీ టూర్ ప్యాకేజీలను ప్రకటించింది. కూకట్‌పల్లి రీజనల్ పరిధిలో కూకట్‌పల్లి, జీడిమెట్ల, మేడ్చల్, మియాపూర్-2, హెచ్‌సీయూ డిపోల నుంచి టూర్ ప్యాకేజీలను ఈ నెల 27వ తేదీ నుంచి అందుబాటులోకి తెస్తున్నట్లు డిప్యూటీ రీజనల్ మేనేజర్ అపర్ణ కల్యాణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తక్కువ ధరతో సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ టూర్ ప్యాకేజీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం బయలుదేరి అదేరోజు రాత్రికి ఇంటికి చేరుకునేలా రూట్‌మ్యాప్ ఖరారు చేశామన్నారు.

కూకట్‌పల్లి డిపో..

కొత్తూరు పద్మనాభ ఆలయం, ముచ్చింతల్ సమతామూర్తి ఆలయం, అమ్మపల్లి సీతారామస్వామి ఆలయం, శంషాబాద్ వెండికొండ సిద్దేశ్వరస్వామి ఆలయం. పెద్దలకు రూ.500, పిల్లలకు రూ.300. బుకింగ్స్ కోసం 6301400074, 9177155057లో సంప్రదించవచ్చు.

జీడిమెట్ల డిపో..

దుండిగల్ నుంచి గండిమైసమ్మ, షాపూర్‌నగర్, చింతల్, జగద్గిరిగుట్ట, బాలానగర్, జేబీఎస్ మీదుగా జోగులాంబ అమ్మవారి దేవాలయం, మంత్రాలయం దర్శనం ఉంటుంది. పెద్దలకు రూ.1200, పిల్లలకు రూ.600. బుకింగ్స్ కోసం 9959226150, 9959615886లో సంప్రదించవచ్చు.

మేడ్చల్ డిపో..

మేడ్చల్ నుంచి కాళేశ్వరం టెంపుల్, రామప్ప టెంపుల్, వరంగల్ భద్రకాళి అమ్మవారు, వేయి స్తంభాల గుడి. పెద్దలకు రూ.1200, పిల్లలకు రూ.700. బుకింగ్స్ కోసం 9849737131లో సంప్రదించవచ్చు.




మియాపూర్ డిపో-2..

గూడెంగుట్ట సత్యనారాయణ స్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, కొండగట్టు హనుమాన్ ఆలయం, వేములవాడ శ్రీరాజరాజేశ్వరి దేవాలయం. పెద్దలకు రూ.1200, పిల్లలకు రూ.600. బుకింగ్స్ కోసం 9059162162, 9959226420లో సంప్రదించవచ్చు.

హెచ్‌సీయూ డిపో..

కాళీమాత దేవాలయం, చిలుకూరు బాలాజీనగర్ దేవాలయం, అనంతగిరి శ్రీపద్మనాభ స్వామి ఆలయం, ఇంకతల శనీశ్వర ఆలయం. పెద్దలకు రూ.350, పిల్లలకు రూ.200. బుకింగ్స్ కోసం 9948082462, 7382906847లో సంప్రదించవచ్చు.

- ఏ డిపో నుంచి అయినా 30 మంది ఉంటే మీరు నివాసం ఉండే కాలనీ నుంచే ఆలయాల సందర్శనకు యాత్రికులు నచ్చిన రూట్ ఏర్పాటు చేస్తామని డిప్యూటీ ఆర్ఎం అపర్ణ కల్యాణి తెలిపారు. సూచనలు, సలహాల కోసం 9959226148లో సంప్రదించవచ్చన్నారు.

# హాట్ దిశా

తెలుగులో ఎంతో మంది ముద్దుగుమ్మలు తమ అందచందాలతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కానీ ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. తెలుగులో కొన్ని సినిమాలే చేసి ఆ తర్వాత బాలీవుడ్ కు చెక్కేసినవారు చాలా మంది ఉన్నారు. కొంతమంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే పరిమితం అవుతున్నారు. పెళ్లి చేసుకొనో.. లేక అవకాశాలు లేక సినిమాలకు దూరం అయ్యారు. ఒక ముద్దుగుమ్మ తెలుగులో రెండే సినిమాలు చేసింది. అందులో ఒకటి డిజాస్టర్ కాగా ఓ సినిమా సంచలన విజయం సాధించింది. కానీ ఈ బ్యూటీకి ఆఫర్స్ మాత్రం లేదు. ఇప్పుడు ఒకొక్క సినిమాకు రూ. 3 కోట్లు వసూల్ చేస్తుంది ఈ చిన్నది. అలాగే ఆమె ఆస్తి పాస్తులు కూడా కోట్లల్లో ఉన్నాయి. అంతే కాదు ఇండస్ట్రీలో ఆమెను మించిన హాట్ బ్యూటీ లేదు.






## ప్రాణాలకు తెగించి చిరుతతో పోరాటం

ఉత్తర ప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లా జుగ్నుపూర్ ప్రాంతంలో మెడైలాల్ వర్మకు చెందిన ఇటుకల బట్టీలోకి ఒక భారీ చిరుత పులి చొరబడింది. ఎవరూ లేని సమయంలో అక్కడకు వెళ్లిన చిరుత చిమ్నీలో దాక్కుంది. ఈ విషయం ఎవరూ గుర్తించలేదు. ఈక్రమంలోనే అక్కడ పని చేసే వారంతా తమ పనులు తాము చేసుకుంటున్నారు. ఈసమయంలోనే ఒక్కసారిగా చిరుత పులి 35 ఏళ్ల మిహిలాల్ అనే కార్మికుడిపై దూకింది. వెంటనే విషయం గుర్తించిన మిహిలాల్ తన ప్రాణాలు కాపాడుకోవడానికి చిరుతతో పోరాటానికి దిగాడు. చేతికి అందిన వాటితో దాన్ని కొట్టడం ప్రారంభించాడు. ముఖ్యంగా దాని నోటిని మూస్తూ.. ప్రతిదాడి చేశాడు. ముఖ్యంగా చిరుత పులిని తరిమికొట్టడానికి ఇటుకలు తీస్తూ దానిపైకి విసిరారు. ఇందులో కొన్ని మిహిలాల్ మీద కూడా పడగా.. అదేమీ పట్టించుకోని అతడు.. తనను తాను కాపాడుకోవడానికి పోరాటం చేస్తూనే ఉన్నాడు. చిరుత పులి ఎంతగా దాడి చేస్తున్నా.. తన శక్తిని కోల్పోకుండా.. దానిని నేలకేసి కొట్టాడు. దాని నోరు గట్టిగా మూసి పట్టుకోవడానికి ప్రయత్నించాడు. చాలాసేపు ఈ పోరాటం జరగ్గా.. తీవ్ర గాయాల పాలైన చిరుత అక్కడి నుంచి పారిపోయింది. స్థానికంగా ఉన్న పొలాల వైపు వెళ్లిపోయింది. ఆ సమయంలోనే కొందరు దీన్ని వీడియోగా తీశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఈ దాడిలో కార్మికుడు మిహిలాల్‌కు కూడా స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న ప్రాంతీయ అటవీ అధికారి నృపేంద్ర చతుర్వేది.. తన సిబ్బందితో పాటు స్థానిక పోలీసులను తీసుకుని వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పొలాల్లోకి వెళ్లిన చిరుత పులిని పట్టుకోవడానికి ప్రయత్నించారు. చిరుత పులిని పట్టుకునే క్రమంలో అది ఐదుగురు అటవీ శాఖ సిబ్బందిపై కూడా దాడి చేసి గాయపరిచింది. అయినప్పటికీ.. అటవీ శాఖ అధికారులు చాలా కష్టపడి చిరుతపులికి మత్తు మందు ఇచ్చి పట్టుకున్నారు. గాయపడిన అటవీ సిబ్బందిని మరియు మిహిలాల్‌ను వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనతో లఖింపూర్ ఖేరి ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అటవీ ప్రాంతాలు పక్కనే ఉండటంతో చిరుతలు జనావాసాల్లోకి రావడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రైలు పట్టాలపై యువతి హల్‌చల్.. నిలిచిన రైళ్లు

రంగారెడ్డి జిల్లా నాగులపల్లి నుంచి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నిలిపిన యువతి హల్‌చల్ చేసింది. గమనించిన నాగులపల్లి గ్రామస్థులు.. యువతి నడుపుతున్న కారును అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ కారును రైలు పట్టాలపై వేగంగా నడుపుతూ ఆమె ముందుకు వెళ్లిపోయింది. దీంతో గ్రామస్థులు వెంటనే రైల్వే సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది సమాచారం మేరకు రంగంలోకి దిగిన రైల్వే అధికారులు.. ఆ మార్గంలో ప్రయాణించే రైల్వే పైలెట్లకు సమాచారం అందించారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న రైళ్లను నిలిపివేయగా.. కొన్ని గంటలపాటు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రైలులోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు సదరు మహిళపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని.. రైలు పట్టాలపై కారు నిలిపిన మహిళను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతోపాటు ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెను పోలీసులు విచారిస్తున్నారు.పట్టాలపై కారు నడిపిన యువతిని రవికా సోనికాగా పోలీసులు గుర్తించారు. ఆమె స్వస్థలం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో అని చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక సంస్థలో ఆమె సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తుందన్నారు. కానీ ఇటీవల ఆమెను విధుల నుంచి తొలగించారని పేర్కొన్నారు. నాగులపల్లి- శంకర్‌పల్లి మధ్య సుమారు ఏడు కిలోమీటర్ల మేర రైలు పట్టాలపై ఆమె కారు నడిపిందన్నారు.అయితే ఆమె మద్యం సేవించడం లేదా డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఈ విధంగా వ్యవహరించిందా? లేకుంటే మరేమైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అందుకోసం ఆమెను సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే రీల్స్ కోసమే ఆమె ఈ నిర్వాకానికి పాల్పడినట్లు సమాచారం. ఆమె చేసిన ఈ పని కారణంగా.. రెండు గంటలపాటు రైళ్లు ఆ మార్గంలో ఆగిపోయాయని పోలీసులు చెప్పారు.

## భార్యతో విసిగిపోయి.. రూ. 4 కోట్ల ఆస్తి పత్రాలను హుండీలో వేసిన వ్యక్తి

తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలై జిల్లాలోని పడవేడు గ్రామానికి చెందిన 65 ఏళ్ల మాజీ సైనికాధికారి విజయన్.. ఆయన భార్య కస్తూరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. కొంతకాలం క్రితమే వీరిద్దరి మధ్య మనస్పర్థలు రాగా.. ప్రస్తుతం వీరిద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. ఈ కలహాల నేపథ్యంలో విజయన్ తీసుకున్న ఒక నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ముఖ్యంగా ఆయన తన కుటుంబానికి చెందిన రూ.4 కోట్ల విలువైన ఆస్తి పత్రాలను పడవేడులోని ప్రసిద్ధ రేణుకాంబాల్ ఆలయ హుండీలో వేశారు. ఈ విషయం తెలుసుకున్న విజయన్ భార్య కస్తూరి, వారి కుమార్తెలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భవిష్యత్తుకు ఆధారం అయిన ఆస్తి పత్రాలు హుండీలో వేయడంతో.. ఏం చేయాలో పాలు పోక ఆలయ అధికారుల వద్దకు చేరుకున్నారు. వాటిని ఎలాగైనా సరే తిరిగి ఇచ్చేయమంటూ.. రేణుకాంబాల్ ఆలయ సిబ్బందిని కోరుతున్నారు. తమ ఇంట్లో జరుగుతున్న గొడవల కారణంగానే.. కోపంలో ఉన్న తండ్రి ఈ పని చేశాడని వేడుకుంటున్నారు.